శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ముఖ్యమంత్రి జగన్‌తో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి భేటీ



**నెల్లూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త–విద్య** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హ న్‌రెడ్డితో తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి భేటీ అయ్యారు.శుక్రవారం ప్రకాశంజిల్లాలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరై య్యేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని ఎమ్మెల్సీ శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, అభ్యర్థుల గెలుపుకోసం తీసుకోవాల్సిన చర్యలు తదితర వాటిని ఎమ్మెల్సీతో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగుల, ఉపా ధ్యాయ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, త్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరించేందుకు పాటుపడతామన్నారు.జిల్లాలో వైకాపా పరిస్థితి మెరుగు పడేందుకు ముఖ్యమంత్రి అన్నీ విధాలా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో మరోమారు జగన్‌మెహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకునేందుకు కృషిచేయనున్నామని పేర్కొన్నారు.

## అక్రమ తవ్వకాలను అడ్డుకున్న స్థానికులు



**సైదాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా యంత్రాలతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తుం డటంతో స్థానిక ప్రజలు అడ్డుకున్న సంఘటన సైదాపురం మండలంలో చోటుచేసుకుంది. వివరాల మేరకు మండల పరిధిలోని జోగిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా అక్రమ తెల్లరాయి తవ్వకాలు కొన్ని రోజులుగా జోరుగా సాగుతుంది. దీంతో స్థానికులు అధికారులకు సమాచారం ఎన్నోసార్లు అందించిన ప్రయోజనం లేకపోవడంతో ఆ గ్రామంలో ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడి భూమిలో నీరు కలుషితం అవుతుందని కొంతమంది స్థానికులు తవ్వకాలు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి యంత్రాలను అడ్డుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జోగిపల్లి గ్రామంలో స్థానికంగా ఉన్న కొంత మంది వ్యక్తులు బయట ప్రాంతాలకు చెందిన వారితో అక్రమ మైనింగ్ చేస్తూ సహకరించడంతో ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా తవ్వకాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. కొన్ని సందర్భాల్లో మైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తున్న వారు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పోలీసులు స్పందించాలని స్థానికులు తెలిపారు.

## ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ



**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త**: ప్రజాస్వామ్య దేశంలో ఓటు నమోదు అనేది నిరంతర ప్రక్రియ అని ఇప్పటికే ఓటుపై యువతలో అవాహన కల్పించేలా సదస్సులు నిర్వహించడం జరిగిందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ , కోవూరు ఈఆర్వో ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూ రులోని తహసీల్దార్ కార్యాలయం లో శుక్రవారం అన్ని రాజకీయ పా ర్టీల నాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరే ప్రాంతంలో ఉన్న ఓటును ప్రస్తుతం నివశిస్తున్న ప్రాంతానికి బదిలీ చేసేందుకు ఫారం–8ను ఉపయోంచుకోవాలన్నారు. అదేవిధంగా కుటుంబ సభ్యులందరినీ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో వచ్చేలా తగు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నూతనంగా ప్రచురితమైన జాబితాను నిశితంగా పరిశీలించి అందులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయశ్రీ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ జమీర్, మధుసూదన్‌రావు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉదయగిరిలో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమ్మేళనం



**ఉదయగిరి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఆల్‌ఖైర్ ఫంక్షన్ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల మండలాల నుండి కార్యకర్తలు పాల్గొ న్నారు.పలువురు తెలుగుదేశం నాయకులు ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ తరుపున బొల్లినేని రామారావు ఉండటం అన్ని విధాలా శ్రేయస్కరమని,అందుకు అధిష్టానం కూడా తన ఆమోదాన్ని తెలిపిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బొల్లినేని రామారావు మాట్లాడుతూ 2012,2019 ఎన్నికల్లో ఓడిపోతానని తెలిసి కూడా కేవలం పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు పార్టీ ఆదేశాలను సిరసావహించి పోటీలో నిలబడ్డానని,పార్టీ ఆదేశాలకు ఎప్పుడు శిరసావహిస్తానని,ఉదయగిరి నియోజకవర్గ కార్యకర్తల ఉద్దేశం మేరకు తెలుగుదేశం పార్టీ తరుపున ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యుడిగా నిలబడతానని తెలిపారు.కొంతమంది కార్యకర్తలు,నాయ కులు, రాబోయే ఎన్నికలకు తగిన ఖర్చు పెట్టుగోలరా అని,నామీద ఒక్కింత అనుమానం వ్యక్తం చేస్తున్నారని,అందరికీ ఒక మాట సూటిగా చెబుతున్నా,పార్టీ గెలుపు కోసం పెట్టవలసిన ఎన్నికల ఖర్చు గురించి ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని,రాబోయే ఎన్నికలను అన్నివిధాలా ఎదుర్కోవడానికి అన్నివిధాలా సంసిద్ధంగా ఉన్నానని తెలిపారు.కార్యకర్తలకు నాపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకులకు తోడుగా ఉంటానని,తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఖచ్చితంగా ప్రతిఒక్కరు పాటుపడవలసిందిగా ఆయన ఈ సందర్భంగా సూచించారు మాజీ ఏఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి,రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి చంచల్‌బాబు యాదవ్,టిడిపి మండల కన్వీనర్ చింతనబోయిన బయన్న యాదవ్,టిడిపి లీగల్ అడ్వైజర్ సందిరెడ్డి రామారావు,శివకృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తికరణ శుద్ధితో పరిపాలన సాగించారు జగన్మోహన్‌రెడ్డి



**కొడవలూరు ఫిబ్రవరి 23 ప్రభాతవార్త**: ప్రజలు ఇచ్చిన అధికారాన్ని, ముఖ్యమంత్రి పదవిని వోమ్ము చేయకుండా, తికరణశుద్ధితో పరిపాలన సాగించారు జగన్మోహన్‌రెడ్డి అని మంత్రివర్యులు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి వెల్లడించారు. కొడవలూరు మండలంలో మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు శుక్రవారం వాలంటీర్లకు వంద నం,నవరత్నాలలో భాగంగా పేదలందరికి ఇళ్ళు, ఇంటి స్థలముల హక్కు పత్రములు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రివర్యులు, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు హాజరైనారు. ఈ సందర్భంగా అయన వాలంటీర్లకు సాలువాలతో సన్మానించి ప్రశంస పత్రాలను అందిచారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఏడాది పాటు పని చేసిన వాలంటీర్లకు కొడవలూరు మండలంలో ఒక వాలంటీరుకు సేవావజ్రాకు, 5మందికి సేవారత్నా, 257 మంది వాలటీర్లకు సేవా మిత్రా పురస్కారాలను ప్రధానం చేయటం గర్వంగా ఉందని అన్నారు. ఇప్పుడు వాలంటీర్ల సేవలు లేకపోతే ప్రజలు ఊరుకునే పరిస్థితి లేదు అని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ జగన్మోహన్‌రెడ్డి మానస పుత్రిక అని పేర్కొన్నారు. కష్టకాలమైన కరోణ సమయంలో కూడా ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలు అపలేదు అని తెలిపారు. పేదల మనసులలో నిలచిపోయే, మనసున్న మహరాజు జగన్మోహన్‌రెడ్డి అని తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రాలలో 9సంవత్సరాలు, కొత్తరాష్టంలో 5 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు సాధించింది ఏమిటి అని విమర్శించారు. ప్రజలు ఒక్కసారి ఆలోచించాలని కోరారు. మతాలకు, పార్టీలకు అతీతంగా. ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజల దగకుండా ఒక్క బటన్‌తో 33సంక్షేమ పథకాలను మీ ఖాతాలలో నేరుగా వేసిన జగన్మోహన్‌రెడ్డి గొప్పతనాని, ప్రజలు ఆలోచించాలని విజ్ఞాప్తి చేశారు. అటువంటి ముఖ్యమంత్రిని తిరిగి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరిచలపతిరావు మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిచడంలో ముఖ్యమంత్రి తీరును కొనిఆడారు. ప్రజలు గమనించాలని, తిరిగి శాసనసభ్యులుగా ప్రసన్నకుమార్‌రెడ్డిని, ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి గెలిపిచాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షుడు నల్లపరెడ్డి రజీత్‌కుమార్‌రెడ్డి, ఎపిపి గాలిజ్యోతి, మండల కన్వీనర్ గంధం వెంకట శేషయ్య, జెడ్పీటీసి సరోజమ్మ, ఎంపీటీసీలు, సర్పచులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముసునూరు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలలో 24 బాటిళ్లు పట్టుకున్న రూరల్ సిఐ

**కావలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద తనిఖీలలో భాగంగా కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్, సిబ్బంది దాడులు చేసి 24 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుండి చెన్నైకు వెళ్తున్న కారును తనిఖీ చేయగా ఎటువంటి అనుమతులు లేకుండా 24 మద్యం బాటిళ్ళను తీసుకెళ్లడంతో పోలీసులు పట్టుకున్నారు. చెన్నైకు చెందిన సత్యనారాయణ హరిహరణ్‌ను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారన్నారు.

# కావలిలో గంజాయి, డ్రగ్స్ ముఠా అరెస్ట్ !

### 900 గ్రాముల గంజాయి, టైడోల్ టాబ్లెట్స్, సిరంజ్‌లు పట్టివేత !!






**కావలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** కావలి ప్రాంతంలో యువతను మత్తుకు బానిసలుగా చేస్తూ అక్రమ సంపాదనకు దిగిన గంజాయి, డ్రగ్స్ ముఠాను కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ పోలీస్ సిబ్బందితో ఆకస్మిక దాడులు చేసి పట్టుకున్న సంఘటన తీవ్ర సంచలనం సృష్టించింది. కావలి గంజాయి, డ్రగ్స్ మాఫియాకు అడ్డాగా మారిందన్న విషయం పోలీసుల దాడులలో బట్టబయలైంది. కావలి డిఎస్పీ వెంకట రమణ శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వివరాలు వెల్లడించారు. కావలికి అక్రమంగా గంజాయి తరలిస్తూ యువతను మత్తుకు బానిసలు చేస్తున్న ముఠాను అరెస్ట్ చేయడం జరిగిందని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ఈ దాడులలో 8 మందిని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మరో ముగ్గురు పరారులో వున్నారన్నారు. 18 వేల రూపాయల విలువ కల్గిన 900 గ్రాముల గంజాయి,20 వేల రూపాయల విలువ కల్గిన టైడోల్ 100 యంజి పది షీట్స్(ఒక షీట్‌కు పది మాత్రలు),38 వేల రూపాయల విలువ కల్గిన వంద సిరంజ్‌లు, వంద డిస్టిల్ వాటర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పీ తెలిపారు. 'యువత మేలుకో...భవితను మలుచుకో...డ్రగ్స్‌ను వదులుకో' అన్న నినాదంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగా నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు అడిషినల్ ఎస్పీ సి.హెచ్.సౌజన్య పర్యవేక్షణలో డిఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో కావలి పట్టణ సిఐ యం.రాజేష్, పోలీస్‌బృందం ఈ దాడులు నిర్వహించారు.

**దాడులు జరిగింది ఇలా...** ఆంధ్రా, ఒడిస్సా ప్రాంతాల నుండి కావలికి గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్నట్లు సమాచారం అందిందని డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ముఠాపై నిఘా వేసి పట్టుకోవడం జరిగిందన్నారు. కావలి పట్టణ పరిధిలో పాపిరెడ్డి చెరువు వద్ద తహశీల్దార్ ఆధ్వర్యంలో తనిఖీ చేయగా 8 మంది నిషేధిత మత్తును తీసుకొస్తుండగా సిఐ రాజేష్, సిబ్బంది పట్టుకున్నారన్నారు. ఒకటవ ముద్దాయి సునని రుగ్దర్‌ను విచారించగా వాస్తవాలు వెలువడ్డాయన్నారు. ఈ ముద్దాయి సొంత రాష్ట్రం ఒడిస్సా నుండి అక్రమంగా గంజాయిని తీసుకొచ్చి కావలి పట్టణంలో అధిక ధరలకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నాడన్నారు. అంతేకాకుండా పరారులో వున్న మరో ముగ్గురు ముద్దాయిలు టైడోల్ 100 యంజి టాబ్లెట్‌ను హైదరాబాద్ నుండి తక్కువ ధరకు కొని కావలి పట్టణంలో అధిక ధరలకు అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. ఈ టాబ్లెట్స్‌ను డిస్టల్ వాటర్‌లో కరిగించి ఆ తర్వాత సిరంజ్ ద్వారా చేతి నరాలకు ఎక్కించుకుని మత్తును అనుభవిస్తున్నారన్నారు. ఇతరులకు కూడా అలవాటు చేస్తూ మత్తుకు బానిసలుగా మారుస్తున్నారన్నారు. ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, యువతను ఆకర్షిస్తూ వారిని మత్తుకు బానిసలు చేస్తున్నారని డిఎస్పీ తెలిపారు.

**అరెస్టు అయిన ముద్దాయిలు వీరే...** గంజాయి, డ్రగ్స్ ముఠాలోని అరెస్ట్ అయిన వారి వివరాలను డిఎస్పీ వెంకట రమణ వెల్లడించారు. కావలి పట్టణ ముసునూరు బ్రహ్మంగారి వీధికి చెందిన సునని రుగ్దార్, కావలి పట్టణ వెంకటేశ్వరస్వామి ఆలయ వీధిలో నివసిస్తున్న కుంబా ఉదయ్, కావలి పట్టణ మొదటి లైన్ రామమూర్తిపేటకు చెందిన దేవరకొండ నిఖిల్, కచ్చేరిమిట్ట బాలాజీ వీధికి చెందిన షేక్ షాహిద్, కావలి వడ్డిపాళెంకు చెందిన వల్లెపు అభినయ్, కావలి జనతాపేటకు చెందిన పందిపట్ల దేవదానం, కావలి పుల్లారెడ్డినగర్‌కు చెందిన పల్లెబోయిన ఈశ్వరసాయి, కావలి కచ్చేరిమిట్టకు చెందిన దుంపాల జాన్‌వసంత్‌లు అరెస్ట్ అయ్యారు. వారిని కోర్టుకు హాజరుపర్చగా రిమాండ్ ఇచ్చారని డిఎస్పీ తెలిపారు. గంజాయి, డ్రగ్స్ ముఠాను చాకచక్యంగా పట్టుకున్న కావలి వన్‌టౌన్ సిఐ యం.రాజేష్, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

**బిడ్డల పట్ల తల్లిదండ్రులు నిఘా పెట్టాలి...** కావలి ప్రాంతంలో యువత, ఇంటర్మీడియట్, ఇంజనీరింగ్ విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా వుంటూ వారి చర్యలను గమనించాలని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. బిడ్డల బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. విద్యార్థులు, యువత ఎటువంటి వ్యసనాల బారినపడుతున్నారో చూసుకోవాలన్నారు. వారిని సక్రమమైన మార్గంలో పయనించేలా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా విద్యార్థుల పట్ల శ్రద్ద చూపిస్తూ సరైన మార్గంలో నడిచేలా చర్యలు చేపట్టాలన్నారు. కావలి పట్టణం గంజాయి, డ్రగ్స్ ముఠాకు అడ్డాగా మారడం ఎంతో ఆందోళన కలిగిస్తుందన్నారు.ఈ సమావేశంలో వన్‌టౌన్ సిఐ యం.రాజేష్ పాల్గొన్నారు.

## గ్రూప్–2 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ) గ్రూప్–2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.శుక్రవాం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన రూట్ ఆఫీసర్లు,సమన్వయ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లతో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్,మున్సిపల్ కమిషనర్ వికాస్,డిఆర్ఓ లవన్న,ఉపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబురావు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25న నిర్వహించే గ్రూప్–2 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 23908మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని,ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా కేంద్రాల్లో మౌళిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు.పరీక్షా కేంద్రాల్లో తాగునీ రు,మరుగుదొడ్లు మొదలైన అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు.సెల్‌ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా హాల్లోకి అనుమతింపబడని,విద్యార్థుల హాల్‌టికెట్‌తో పాటు ఎదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశించాలని,ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు.ఉదయం 10:30గంటలకు నుండి మధ్యాహ్నం 1:00గంటల వరకు పరీక్ష జరు గుతుందని,ఈ సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.రూట్ ఆఫీసర్లు ఒక చెక్‌లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని,అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు....** గ్రూప్–2 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థుల సందేహాల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జేసి తెలిపారు.విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఎవైనా సందేహాలు ఉంటే 08612331261 అనే నెంబర్‌ని సంప్రదించాలని సూచించారు.ఈ సమావేశంలో రూట్ ఆఫీసర్లు,సమన్వయ అధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త** దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతుభరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల వ్యవసాయ సేవలను రైతుల ముంగిటకే తీసుకుని వచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది.జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలా అండగా నిలవాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,రైతు భరో సా కేంద్రాల ద్వారా ఎరువులు,పురుగుల మందులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సంతృప్తికర స్థాయిలో రైతులకు అందజేసినట్లు చెప్పారు.25600 మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఎరు వులను రైతులకు అందించామన్నారు.తొలుత వ్యవ సాయ,అనుబంధ సంవర్ధకశా ఖ,మత్స్యశాఖ,మైక్రో ఇరిగేషన్,మార్క్‌ఫెడ్,పౌరసరఫరాల శాఖ అధికారులు,ఆయాశాఖల ద్వారా రైతులకు సంక్షేమా న్ని,అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు.గత వ్యవసాయసలహా మండలి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా వ్యవసాయఅధికారి సత్యవాణి వివరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయసలహా మండలి సభ్యులు కృష్ణారెడ్డి,హార్టికల్చరల్ బోర్డు మెంబర్ చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి,జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి.నంబ్బారెడ్డి,మార్కెటింగ్ శాఖ అధికారులు,జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యాలయాన్ని తనిఖీ చేసిన ఎంఈఓ




**ఉదయగిరి,ఫిబ్రవరి23,ప్రభాతవార్త** ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దేకూరుపల్లి జి.అయ్యవారిపల్లి ప్రాధమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. శుక్రవారం జరిగిన నిర్మాణాత్మక మూల్యంకనం 4 పరీక్షలను పరిశీలించి తదుపరి అన్ని తరగతుల విద్యార్థుల పఠన అభ్యసన సామర్థ్య నైపుణ్యా లను పరిశీలిస్తూ తెలుగు,గణిత విషయాలను విద్యార్థుల సామార్థ్యాలు,తరగతి స్థాయి కంటే మిన్నగా ఉన్నవి విద్యార్థులను ఉపాధ్యాయు ల ను అభినందించారు.నల్లబల్లపై విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలిస్తూ పెంచడం,భాగించడం ప్రక్రి యలో విద్యార్థుల సామర్థ్యాలు చాలా మెరుగ్గా ఉన్నాయని ఉపాధ్యాయులను అభినందించారు.అభినయ గేయాలు,పద్యాలను రాగయుక్తంగాపాడే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలను ఉపా ధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్.బాబు,విజయకుమా ర్,ఫణి కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసమాన్యుడిపై సామాన్యుడి పోటీ – ఎమ్మెల్యే అనిల్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** తొలి రోజు నెల్లూరు నగర ఎన్నికల ప్రచారంలో వైఎ స్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్ర జలు బ్రహ్మరథం పట్టారు. నగరం లోని 3వ డివిజన్ వేణుగోపాలనగర్ నుంచి నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఖలీల్ అహ్మద్ నెల్లూరు నగర శాసన సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. నగర, రూరల్ నియోజకవర్గాల్లో ముస్లిం ఓటర్ల అధిక శాతం ఉన్నారని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విజయంలో కీలక పాత్ర పోషించి అందరికి తెలిసింది అని ఎమ్మెల్యే అనిల్ అన్నారు. ఎన్నో ఏళ్లుగా మైనార్టీ అభ్యర్థి ప్రాతినిధ్యం వహించాలని కోరుతున్న నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న పార్టీ పెట్టినప్పటి నుంచి పార్టీ కార్యకర్తగా ఉంటూ రెండు మార్లు కార్పొరేటర్, అనంతరం డిప్యూటీ మేయర్‌గా ఉన్న ఓ సామాన్య వ్యక్తి అయిన ఖలీల్ అహ్మద్‌ను నిలబెట్టడం జరిగిందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మాకు డబ్బుంది.. వేల కోట్లున్నాయి.. మేము ఏమి చేసినా చెల్లుబాట వుతుందని వారికి స్వస్తి పలికి, సామాన్య ముస్లిం అయినా నన్ను ఆశీర్వదించాలని అభ్యర్థి ఖలీల్ అహ్మద్ కోరారు. కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కార్యక్రమానికి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి గైర్హాజర్



**కందుకూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా జిల్లాకేంద్రమైన ఒంగోలుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శుక్రవారం అధికార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.జిల్లాకేంద్రంలో 25వేల మందికి భూ పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశంజిల్లాలోని పలువురు శాసనసభ్యులు,మాజీ శాసనసభ్యులు,ఎమ్మెల్సీ లు హాజరైయ్యారు.అయితే కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు.ఆయన శుక్రవారం తన సొంత కార్యాలయంలోనే ఉండిపోయారు.వివిధ అంశాలపై పలువురితో చర్చించారు.అయితే ఆయనకు ప్రకాశం జిల్లా అధికారులు ఆహ్వానం అందించారా లేదా అనేది అటు ఉంచితే ఇటీవల కందుకూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా అరవిందయాదవ్‌ను నియమించడం జరిగింది.వారం రోజుల క్రితం ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.అప్పటి నుండి ఆయన తన కార్యాలయానికే పరిమిత మైయ్యారు.నియోజకవర్గంలో ప్రభుత్వ,ప్రైవేటు కార్యక్రమాలకు అడపాదడపా హాజరవుతూవచ్చారు. ముఖ్యమంత్రి స్వయంగా ఒంగోలు రావడం,జిల్లాలోని అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావడం జరిగింది.కానీ మహీధర్‌రెడ్డి మాత్రం ఆ కార్యక్రమానికి వెళ్లలేదు.కాగా స్థానిక శాసనమండలి సభ్యు లు, కందుకూరు నివాసి తూమాటి మాధవరావు ముఖ్యమంత్రి కార్యక్రమానికి హాజరుకావడం గమనార్హం.

## జగనన్న ఆరోగ్య సురక్షతో సంపూర్ణ ఆరోగ్యం



**సైదాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా పేదలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురం సచివాలయం-2కు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రెండో విడత స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుషోత్తం శివకుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రూపాయి ఖర్చు లేకుండా పేదలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. సైదాపురం పరిధిలో రెండో విడతగా 546మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ, ఉప సర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, ఎంపీటీసీ సభ్యులు పద్మమ్మ, సచివాలయ కన్వీనర్లు అనిల్, వెంకటేశ్వర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పొగాకు దొంగలు తస్మాత్ జాగ్రత్త



**దుత్తలూరు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** దుత్తలూరు మండలంలోని రైతుల పొగాకు పంటను వేసుకుని వచ్చిన పొగాకును బోర్డుకు అమ్ముకుని జీవనాన్ని సాగిస్తుంటారు. ఈ క్రమంలో రైతులకు సంబంధించిన పొలాల్లోని కొట్టకుండా వదిలేసిన ఆకు(ఎండు ఆకు) గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేస్తున్నారని, దొంగలించిన ఆకును ఇతర ప్రైవేటు బోర్డుకు అమ్ముకుంటున్నారని, రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసి పంట వేస్తే చేతికి వచ్చిందని సంతోషంతో మా పొలాల్లోకి వెళితే ఏముంది, ఎండు ఆకు, పచ్చి ఆకు అని తేడాలేకుండా గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించి పారిపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుందని, కమ్మవారిపాలెం, ముత్తరాసిపల్లి, లక్ష్మీపురం, రాఘవరెడ్డి పల్లి, రాచవారిపల్లి, బ్రహ్మేశ్వరం, ఏరుకొల్లు గ్రామాల రైతులు ఆవేదన చెందుతున్నారు. విషయంపై దుత్తలూరు ఎస్సై ఉమాశంకర్‌కి మెమోరాండం సమర్పించి, పొగాకు దొంగల నుండి తమ పంటను కాపాడాలని విన్నవిం చుకున్నారు. ఈ సందర్భంగా యస్ ఉమా శంకర్ మాట్లాడుతూ రైతులు రాత్రింబవళ్లు, ఎండనక, వాననక అప్పులు తెచ్చుకుని పంటను తీసుకెళ్లిపోవడం బాధాకరమైన విషయమని, పలు గ్రామాల రైతుల విజ్ఞప్తి మేరకు అన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల ద్వారా చాటింపు వేయించి ఎవరైతే రైతులకు తెలియకుండా వారి పొల్లాలోకి వెళ్లి దొంగతనంగా వారికి నష్టం కలిగించే విధంగా చేస్తున్నారో వారిని వారిని గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## పల్స్‌పోలియో విజయవంతం చేయండి




**ఉదయగిరి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలో మార్చి 3,4,5తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విద్యాధికారి కలసపాటివెంకట సుబ్బమ్మ, ఐసీడీఎస్ సిడిపివో పచ్చవ లావణ్య కోరారు. మండలంలోని అన్ని స్త్రీ శక్తి భవన్లో అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 3451మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత 'కాకర్ల' ట్రస్ట్ లక్ష్యం



**వింజమూరు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** మహిళా సాధికారతే లక్ష్యంగా కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ ఉదయగిరి నియోజకవర్గంలో కృషి చేస్తుందని ట్రస్ట్ చైర్మెన్ , ఉదయగిరి టిడిపి నాయకులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ సమీపంలోని కాకర్లచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తివిద్యానైపుణ్య శిక్షణా కేంద్రం వద్ద శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతను తమ ట్రస్ట్ చేతుల్లో చూపుతుందని అందులో భాగంగా గడిచిన ఒకటిన్నర సంవత్సరంలో 5వేల మందికి పైగా టైలరింగ్‌లో శిక్షణనిచ్చి మహిళలకు స్వయం ఉపాదికి బాటలు వేశామన్నారు. మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో విద్య, వైద్యం, ఉపాది లక్ష్యంగా ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. వృత్తి_విద్యాశిక్షణను పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ స్వశక్తితో అంచలంచలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం నుండి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాలు



**మర్రిపాడు, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** మండలంలోని నందవరం శివాల యం లో ఆదివారం నుండి నాలుగు రో జులపాటు జరిగే కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు కోరారు. విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ సహిత, జీవధ్వజ కుంభాభిషేకం, నగప్రతిష్ట, ఆదివారం నుంచి బుధవారం వరకు వేద పండితుల నడుమ ఎంతో వైభంగా కార్యక్రమాలు జరుగుతా యన్నారు. ఈకార్యక్రమాలకు వేలదిగా భక్తులు తరలి వచ్చి శ్రీవిశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని, శివాలయానికి వచ్చే భక్తులకు, నాలుగు రోజులు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## సైదాపురంలో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీ



**సైదాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురం పంచాయతీ పరిధిలో వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారంటీపై గడపగడపకు వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామాల్లో అభివృద్ధి శూన్యమని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు, యూనిట్ ఇన్‌ఛార్జీ వరికొండ సురేంద్ర, మండల ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్‌బాబు, ఐటీడీపీ రమణ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ జనాభాకు తగ్గట్టు పారిశుద్ధ్య కార్మికులను పెంచాలి



**కావలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలో జనాభాకు తగ్గట్టుగా పారిశుధ్య కార్మికుల్ని పెంచాలని సిఐటియు నాయకులు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసానికి సిఐటియు నేతలు వెళ్లి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి తిరుపాలు, వై.కృష్ణమోహన్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిడదల మహేష్, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, శివకోటయ్య, పోలయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు. కావలి మున్సిపాల్టీ పరిధిలో గతంకన్నా జనాభా బాగా పెరిగిందన్నారు. జనాభాకు తగ్గట్టుగా పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. ప్రస్తుతం తక్కువ మంది కార్మికులు పనులు చేస్తున్నారన్నారు. చనిపోయిన కార్మికులు, రిటైర్ అయిన కార్మికుల స్థానాలలో ఖాళీలు భర్తీ చేయలేదన్నారు. దీంతో కార్మికులకు పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజారోగ్యం కోసం ప్రాణాల్ని పణంగా పెట్టి తక్కువ జీతాలతో డైలీ కార్మికులుగా పనిచేసి ప్రజలను కాపాడామన్నారు. జనాభాకు తగ్గట్టుగా వెంటనే కార్మికులను నియమించి పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచాలని కోరారు.

## జామియా మసీదుకు 5 లక్షల రూపాయలు విరాళం ప్రకటించిన టిడిపి నేత కావ్య



**కావలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జామియా మసీదులో శుక్రవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డికి ముస్లిం పెద్దలు, ముస్లిం యువకులు ఘనస్వాగతం పలికి దుశ్సాలువాలతో సత్కరించి అభినందించారు. జామియా మసీదులో జరిగిన ప్రార్ధనలలో కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. జామియా మసీదు అభివృద్ధికి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ముస్లింలంటే తనకు ప్రత్యేకమైన అభిమానమన్నారు. కులాలు, మతాలకు అతీతంగా ప్రశాంతంగా వుండే ప్రాంతం కావలి అన్నారు. ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా మీలో రాజకీయ చైతన్యం కల్పించి ఉన్నత స్థితికి తీసుకువస్తానన్నారు. రానున్న ఎన్నికలలో తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే 10 ఎకరాలలో ముస్లింలకు మరో స్మశాన వాటికను ఏర్పాటు చేస్తానన్నారు. ఉర్దూ, అరబిక్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఒక కమ్యూనిటీ హాలును కూడా నిర్మిస్తామన్నారు. షాదీ మంజిల్ పనులు కూడా పూర్తి చేయిస్తానన్నారు. ముస్లింలకు అందాల్సిన ప్రతి ఒక్క పథకం ప్రభుత్వం నుండి వచ్చేలా కృషి చేస్తానన్నారు. ముస్లింలకు సేవ చేసే బాగ్యం కలిగిలే ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు కావ్యకు అండగా వుంటామని తెలిపారు. కావలి ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి విజయం సాధించాలని ముస్లింలు దువా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, జామియా మసీదు అధ్యక్షులు సయ్యద్ రషీద్, కిర్మాణి సర్దార్, మౌలానా రషీద్, షేక్ ఇబ్రహీం, షేక్ హజరత్, షేక్ ఖమర్‌బాబు, మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ రహీం, ఖాదర్‌బాషా(ఇట్టు), రియాజ్, హఫీజ్, హుస్సేన్, కరీముల్లా, నవాజ్‌ఖాన్, పీర్ అహ్మద్, ఎస్ఎన్‌బి నజీర్‌బాషా, సలీంబేగ్, షబ్బీర్, పర్వేజ్, తదితర ముస్లిం నేతలు, ముస్లింలు పాల్గొన్నారు.

## శ్రీకలువాయమ్మ తల్లికి విశేష పూజలు



**కలువాయి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కలువాయి గ్రామ శక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ తల్లి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ నిర్వాహకులు విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతోపాటు దీపాలంకరణను నిర్వహించారు. ప్రతి శుక్రవారం సాయింత్రం ఉభయకర్తల ఆద్వర్యంలో నిర్వహించే ప్రసాద వితరణ కార్యక్రమాన్ని అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆత్మకూరు కృష్ణయ్య, సుగుణమ్మ దంపతులు వ్యవహారించారు.

## బిఎల్‌ఓలతో సహాయ ఎన్నికల అధికారి సమావేశం

**ఉదయగిరి, ఫిబ్రవరి23, ప్రభాతవార్త :** ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని బిఎల్‌ఓలతో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రూ బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్‌ఓలు కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఓటర్ల జాబితాను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వారు పరిధిలో 18సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి ఓటు నమోదు చేయించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులుండేలా చూసుకోవాలన్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని దానిని అందరూ వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం ఇస్తామంటూ మోసం చేసిందని యువతి ఆవేదన

**సైదాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** బ్యాంకు మేనేజర్ ఇస్తామంటూ తనను నమ్మించి తన వద్ద నుంచి భారీ మొత్తంలో నగదు తీసుకుని ఓ యువతి మోసం చేసిందని కలిచేడు గ్రామానికి చెందిన పూజారి చందన అనే మహిళ శుక్రవారం ఆవేదన వ్యక్తం చేస్తూ 100కు డయల్ చేసి ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను గూడూరులో చదివే రోజుల్లో చేజర్ల మండలానికి చెందిన రజిత అనే యువతి పరిచయమైందని, ఆమె బ్యాంకులో మేనేజర్ ఉద్యోగం ఇప్పిస్తామంటూ నమ్మించి పలు మార్లు భారీ మొత్తంలో నగదు తీసుకోవడం జరిగిందని, దీంతో పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ విషయమై విచారించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

## యువకుడిపై దాడి.. తీవ్ర గాయాలు

**సైదాపురం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మొలకుండ్ల గ్రామానికి చెందిన నవీన్ అనే యువకుడిపై సైదాపురం గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు దాడి చేసి కొట్టారంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అవడంతో నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాత కక్షల నేపథ్యంలో సైదాపురం సమీపంలో తనపై దాడి చేశారని బాధితుడు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని నవీన్ తెలిపాడు.

## మందకృష్ణ మాదిగ కావలి పర్యటనను విజయవంతం చేయండి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఈ నెల 26వ తేదీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కావలిలో నిర్వహించే ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జీ సూరిపాక వాసుదేవరావు మాదిగ, తిరుపతి జిల్లా ఎంఎస్పీ, ఎంఆర్పీఎస్ ఇన్‌చార్జీ మంద పెంచలయ్య మాదిగలు కోరారు. నెల్లూరు నగరం కొండయ్యపాలెం గేట్ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవనంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా దాదాపు ముప్పై సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ విషయంలో జరుగుతున్న పరిణామాలపై ఉద్యమ విధానాన్ని మరింతగా ఉదృతం చేసేందులో భాగంగా రాష్ట్ర పర్యటనలో చేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 26వ తేదీన కావలిలో ఉమ్మడి నెల్లూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మహాజన నేత మంద కృష్ణ మాదిగ హాజరవుతారని ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ, ఎంఈఎఫ్, ఎంఎంఎస్, వీహెచ్‌పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు కోలగట్ల రమేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పాండిచ్చేరి ఇన్‌ఛార్జీ తాళ్లూరు శేషయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మంగళపురి సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సర్వేపల్లి నియోజకవర్గ అధ్యక్షులు చిడదల శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ కోవూరు నియోజకవర్గ అధ్యక్షులు బత్తిపూడి వివేక్ మాదిగ, ఎంఎస్పీ బుచ్చి, మండల కన్వీనర్ కాపులూరు మధు మాదిగ, బాలయ్య, పల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వాన రాజకుమార్ మాదిగ, కాపులూర్ పెంచలయ్య, తమ్మిశెట్టి మునీశ్వరయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వన్‌స్టాప్ సెంటర్(సఖి)ను సందర్శించిన పద్మావతి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యురాలు బి.పద్మావతి శుక్రవారం నెల్లూరు నగరంలోని వన్ స్టాఫ్ సెంటర్(సఖి)ను సందర్శించారు. సఖి నందు ఆశ్రయం పొందుతున్న బాలిక, బాధితురాలు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అలాగే ఇరువురు మహిళలకు సంబంధించి ఏర్పడిన కుటుంబ కలహాల పట్ల కౌన్సిలింగ్ ఇచ్చి వారి కుటుంబ సభ్యులతో చర్చించారు. బాధితులకు కల్పిస్తున్న సౌకర్యాలు పట్ల, సేవల పట్ల ఆమె ఆరా తీశారు. సఖి నందు ఇప్పటి వరకు నమోదైన కేసుల స్థితిగతులపై చర్చించి రికార్డులను పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు. సఖిలో పనిచేస్తున్న సిబ్బంది పనితనాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని, ఇక్కడ ఆశ్రయం పొందేందుకు వచ్చే బాధితులతో సేవా, స్నేహ భావం కలిగి ఉండాలని కోరారు. ఆమె వెంట ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్, బాలల సురంక్షణ జిల్లాఅధికారి బి.సురేష్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ టి.మాధవి, సీడీపీఓలు అన్నపూర్ణ, విజయలక్ష్మి, సఖి, అడ్మిషన్ షేక్ షహనాజ్, సఖి సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికన రానున్న ఎన్నికల్లో బీసీలకే అగ్ర తాంబూలం ఇవ్వాలి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** తాయలం పంచి ఓట్లకు గాలం వేసే విధానాన్ని ప్రధాన రాజకీయ పార్టీలు పక్కన పెట్టి త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన జనాభా ప్రతిపాదికన సీట్ల కేటాయింపులో అగ్ర తాంబూలం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని రాధా గెస్ట్ ఇన్‌లో శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పలమాల శ్రీహరిరరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సీట్ల కేటాయింపులో జనాభా ప్రాతిపదికన బీసీలకే అగ్రతాంబూలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్కువ శాతం ఉన్న అగ్రకులాల వారి ఆలోచన మారాలని, ప్రజాస్వామ్యంలో అగ్రగామి ఓటింగ్ ఉన్న బీసీలకు సముచిత స్థానం ఎక్కడని కల్పిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. విభజించి పాలించు స్తోత్రాన్ని తిప్పి కొడతాం, పాలక పార్టీల్లో మగ్గుతున్న బీసీ నాయకురాల రండి ఒక తాటి మీదకి వస్తే హవా ముందే అని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి పాలక పార్టీలు, 54 శాతం ఉన్న బీసీలకు తాయిలాలు పంచుతూ ఓట్లు దండుకుని అధికారం చేజిక్కించుకునే రోజులు ఇక చెల్లవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఎంగిలి మెతుకులు విదిలించ్చినట్లు బీసీలకు తాయిలాలు పంచి అధికారాన్ని చేజిక్కించుకొనే దిశగా కేవలం బీసీలను నేటి పాలకులు చూస్తున్నాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలక పార్టీల్లో నామమాత్రంగా పదవులను అనుభవిస్తున్న బీసీ నేతలు వారి చేతుల్లో అధికారం లేదనే విషయాన్నిగుర్తించి బీసీల ఐక్యతతో చెయ్యి కలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు ఆర్థిక, సామాజిక, విద్యాభివృద్ధిలో ముందంజలో ఉన్న బీసీ నేతలు ఒక తాటిపైకి వస్తే రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం రావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో బీసీ నేతలను ఒక తాటి మీదకు తీసుకొచ్చే విధంగా తాను అలుపెరగని పోరాటం చేస్తున్నానని వివరించారు. రానున్న రోజుల్లో బీసీలకు తప్పక రాజ్యాధికారం దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాజయ్య, విశ్రాంత జడ్జి సంజీవయ్య, ఎస్ఎస్ యాదవ్, రఘురాం ముదిరాజ్, ఎన్.దినేష్, పెంచల ప్రసాద్, రమేష్ గౌడ్, రాజేంద్ర గౌడ్, రామకృష్ణ, తన్నీరు కోటయ్య, డాక్టర్ వెంకటయ్య, వెంకటేశ్వర్లు, రాధాకృష్ణయ్య, షేక్ సలీం, గోపాల్, రాము, గౌడ్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌కి మద్దతు తెలిపిన సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా యువ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి సమక్షంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కనకేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన నివాసానికి చేరుకొని శాలువాలతో పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మనసున్న మంచి మనిషికి మేము ఎప్పుడు అండగానే వస్తామని శీనన్న ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు కమల చంద్ర, సాయి కుమార్, కమల్ శేఖర్ మనోజ్ కుమార్, ప్రేమ తేజ, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటి నిశ్చితార్ధ వేడుకల్లో గోవా సియం ప్రమోద్ సావంత్



**కావలి రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** త్రిపుర కనస్ట్రక్షన్స్ అధినేత పసుపులేటి సుధాకర్, సుగుణమ్మల కుమార్తె పసుపులేటి త్రిపుర, అంజన్‌కుమార్‌ల నిశ్చితార్ధ వేడుకలు గోవాలోని తాజ్ హోటల్‌లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలలో గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ హాజరై కాబోయే నూతన వధూవరులకు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారితో కలిసి కేక్ కట్ చేసి ఆశీర్వదించారు.పసుపులేటి సుధాకర్, సుగుణమ్మలతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జన్నత్‌హుస్సేన్ మరణం బాధాకరం

**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం :** ఐఏఎస్ అధికారి జన్నత్‌హుస్సేన్ మరణం బాధాకరమని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. నేను 1985లో విఆర్ కళాశాల అధ్యక్షుడిగా ఉన్నప్పుడు విద్యార్ధిని, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం 13రోజులపాటు ఆమరణనిరాహార దీక్ష చేసినప్పుడు ఆనాటి ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు ఆదేశాలతో అప్పటి జిల్లా కలెక్టర్‌గా ఉన్న జన్నత్‌హుస్సేన్ సమస్యలను పరిష్కరించి, నాకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపచేశాడన్నాడు. నా జీవితంలో అది మరువలేని విషయమని, ఆయన మరణంపట్ల తీవ్ర సంతాపం వ్యక్తంచేశాడు.

## బిఎల్‌వోలతో తహాశీల్దార్ సమీక్షా సమావేశం

**బిట్రగుంట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో బిఎల్‌వోలు ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఏ విధంగా పనిచేయాలో వారికి విధి విధానాలపై బోగోలు తహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ సింగంశెట్టి రత్నం మాట్లాడుతూ బిఎల్‌వోలు ఎన్నికల నియమావళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఎల్‌వోలు, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు కావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి



**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్రం అభివృద్ధిలోకి రావాలన్నా, సంక్షేమం జరగాలన్నా, మనబిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నాడు. శుక్రవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిల సమక్షంలో 34వ డివిజనుకు చెందిన చెరుకూరు బద్రి వారి సహచరులు టీడీపీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 57శాతం ఓట్లతో, 160 సీట్లతో టీడీపీ జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందన్నాడు. చంద్రబాబునాయుడు సీఎం ఖావడం ఖాయమన్నాడు. టీడీపీలో చేరిన ప్రతిఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందన్నాడు. ఈ కార్యక్రమంలో జన్ని రమణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, మన్నెం పెంచలనాయుడు, మురళి, చిన్నమస్తాన్, దేవరకొండ ప్రసాద్, శివశంకర్, అనీఫ్, సుభాని, సబి, హుస్సేన్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న జిల్లా కబడ్డీ పురుషుల జట్ల ఎంపిక

**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీ నగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో మార్చి 8,9,10 తేదీల్లో 70వ అంతర్ జిల్లాల పురుషుల చాంపియన్ షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జె. విజయానందం తెలిపారు. కోవూరులో శుక్రవారం ఉపాధ్యక్షుడు పి. డేవిడ్ జాన్సన్‌తో కలిసి మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొనే జిల్లా కబడ్డీ పురుషుల జట్టును ఈ నెల 25వ తేది సాయంత్రం 4 గంటలకు కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్ల పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులు 80 కిలోల లోపు బరువు కలిగి ఉండి ఆధార్ కార్డుతో హాజరు కావాలన్నారు.

## మంద కృష్ణ పర్యటనను జయప్రదం చేయండి



**వింజమూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఈనెల 26న కావలిలో పర్యటించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతలకు , కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం వింజమూరులోని ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ జి.ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఈనెల 26న కావలి పట్టణంలోని గోపాలకృష్ణ కళ్యాణమండపంలో నిర్వహిస్తామన్నారు. ఈసమావేశానికి మంద కృష్ణమాదిగ హాజరవుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరుకోవడంతో 30సంవత్సరాల ఉద్యమాల కాగడాలకు ఒక రూపం వచ్చిందని ఆయన పేర్కొన్నారు. కావున పల్లె పల్లె నుండి యువత పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు వై.రమణయ్య, దుత్తలూరు మండల కన్వీనర్ పర్రి అర్జున్ , ఎంఎస్‌పి నాయకులు రాఘవేంద్ర, ఎం.సుధాకర్, ఎం.అనూక్, కిషోర్, పవన్, ధన్‌రాజ్, మోహన్, శ్రీకాంత్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డిని కలిసిన వేనాటి సతీష్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త :** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని టీడీపీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అలవల శ్రీనివాసులు, సూళ్లూరుపేట నియోజకవర్గ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరంలోని వీపీఆర్ నివాసానికి చేరుకున్న నాయకులు వేమిరెడ్డిని శాలువాతో సత్కరించారు. అనంతరం పార్టీ నాయకులతో వేమిరెడ్డి చర్చించారు. వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ భేటీలో టీడీపీ నాయకులు రమణయ్య, మల్లిఖార్జున, జీవా, నీలకంఠ, ప్రసాద్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మహిళా నాయకురాల్లు విజయలక్ష్మి, మంజుల, ప్రమీలమ్మ, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం



**వరికుంటపాడు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** పేదల పాలిట వరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము అనీ వైకాపా జిల్లా మహిళ కార్యదర్శి బత్తిన కొండమ్మ,ఎంపిడిఓ చేవూరి.శ్రీదేవి లు అన్నారు.శుక్రవారం మండలంలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 విడత ప్రత్యేక క్యాంపును నిర్వహించారు.ఈ కార్యక్రమములో బత్తిన కొండమ్మ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఆరోగ్య భరోసా కల్పించడానికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చూట్టారన్నారు.వైకాపా ప్రభుత్వం పేదల వైద్యా సేవలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు.అనంతరం 340 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు.ఉన్నత పాఠశాల విద్యార్ధులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారిణి షేక్ కరిష్మా,ప్రత్యేక వైద్యులు ఎస్‌ఎం అబీద్,పి.మాధవ,సి.సుబ్రమణ్యం,సిహెచ్‌వో రాజశేఖర్‌రాజు,పిహెచ్‌ఎన్ సుశీలమ్మ,పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణ ఇతర వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ కుర్చీని మడతపెట్టిన వేమిరెడ్డి




**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం :** సిద్ధం సభలో జగన్‌రెడ్డి చొక్కాలు మడతపెట్టే సమయం ఆసన్నమైందని అన్నాడని, అయితే ఈ జిల్లాలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి కుర్చీని మడతపెట్టాశడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ హయాత్‌బాబా, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, షేక్ షంషుద్దీన్‌లు పేర్కొన్నాడు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వారు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ నాయకులు అమాయకులు కాబట్టే సున్నితమైన విషయాలపై దుష్ప్రచారం చేసేందుకు మైనార్టీలను వాడుకుంటున్నారన్నారు. ప్రభాకర్‌రెడ్డి వివాదరహితుడు, సేవాతత్పరుడు, ఒక అజాతశత్రువని అందుకే ఆయనని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అందులో భాగంగానే రెండురోజులనాడు ఆయన వైసీపీకి రాజీనామా చేసిన మరుక్షణమే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మాజీమంత్రులు సోమిరెడ్డి, నారాయణ, బీద రవిచంద్రలు టీడీపీలోకి ఆహ్వానించేందుకు వేమిరెడ్డి నివాసానికి స్వాగతం పలకడం కూడా జరిగిందన్నారు. ఏదిఏమైనా జిల్లాలో టీడీపీ పదికి పది స్థానాలను కైవసం చేసుకుందన్నారు. ఈ సమావేశంలో న్యమతుల్లా, అల్లాబక్షు, అస్లాం, రియాజ్, రసూల్, చిన్నమస్తాన్, ఇమ్రాన్, శుభాహని, సత్తార్, అబ్జల్, ఖాదర్‌బాషా, మీరామొహిద్దీన్, కమలుద్దీన్, జిలానీ, షరీఫ్, రహమత్, మునాఫ్, కరిముల్లా, హనీఫ్, మస్తాన్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీపాళెం పంచాయతీ నుండి 13 మంది టిడిపిలో చేరిక



**బిట్రగుంట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** బోగోలు మండలం ఎస్వీపాళెం పంచాయతీలోని గ్రామానికి చెందిన 13 మంది వైసిపి సానుభూతిపరులు కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎల్.సుధీర్‌బాబు, మాజీ సొసైటీ చైర్మన్ ఎర్రం వెంకటేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చ మండల కార్యవర్గ సమావేశం



**బుచ్చి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీలోని ఆర్‌బిఆర్ హైరర్స్‌లో భారతీయ జనతాపార్టీ బుచ్చిరెడ్డిపాళెం మున్సిఫాల్టీ అధ్యక్షులు మోహన్‌బాబు ఆధ్వర్యంలో ఓబిసి మోర్చ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఓబిసి మోర్చ జిల్లా అధ్యక్షులు యాకసిరి ఫణిరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల రామకృష్ణా హాజరైయ్యారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చ మండల కమీటిని ఏర్పాటు చేయుట గురించి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ బిసి కులాల కోసం ఏర్పాటు చేసిన విశ్వకర్మయోజన పథకాన్ని ప్రజల్లో కి తీసుకొని పోవడం గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు,బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు చేవూర వినయ్‌నారాయణ, బబిసి మోర్చ మండలాద్యక్షులు బూదరపు రవీంద్ర,ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు మహిమలూరు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సోమలక్ష్మయ్య, జిల్లా ఆర్టిఏ సెల్ కన్వీనర్ కీలుకుప్ప శ్రీనివాసులు,ఎస్‌సి మోర్చ జిల్లా ఉపాధ్యాక్షులు గోళ్ళ నరసింహులు, ఓబిసి మోర్చ మండల ప్రధానకార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు, బిజెపి మున్సిపాల్టీ ఉపాధ్యాక్షులు సందల నాగేశ్వరరావు, మున్సిఫాల్టీ కార్యదర్శి గాదంశెట్టి సురేష్, బిజెవైఎం మున్సిపాల్టీ అధ్యక్షులు గోలి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి తానా మణికంఠ, ఓబిసి మోర్చ మున్సిఫాల్టీ ఉపాధ్యాక్షులు గొట్టి ముక్కల శ్రీనివాసులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులు తప్పనిసరిగా క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్‌తెలిపారు. కోవూరు మండలం కోవూరు-3 సచివాలయం పరిధిలో శుక్రవారం ఫ్యామిలీ పిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. బీపీ, షుగర్ లాంటి వ్యాధులు ఉన్నవారు క్రమం తప్పకుండా మందులు వాడుకుని వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరచుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యాయామం చేయడం వలన కొన్నిరకాల రోగాలను నయం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## నూతన ఎంపిడిఓ వెంకట కృష్ణకుమారి



**వరికుంటపాడు,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** మండల నూతన ఎంపిడిఓగా వెంకట కృష్ణకుమారి స్దానిక కార్యాలయంలో శుక్రవారం భాధ్యతలను చేపట్టారు.ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్రకాశం జిల్లా యద్దనపూడి లో విధులు నిర్వర్తిస్తున్న ఆమె బదిలీపై వరికుంటపాడుకు వచ్చారు.ప్రస్తుతం ఇన్‌చార్జీ ఎంపిడిఓ గా విధులు నిర్వర్తిస్తున్న చేవూరి.శ్రీదేవి తిరిగి బోగోలు ఈఓపిఆర్డిగా వెళ్ళనున్నారు.ఈ నేపథ్యంలో తిరిగి యధాస్ధానానికి వెళ్ళేందుకు సుముఖంగా లేని ఆమె ఇక్కడే ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.అధికార పార్టీ నేతలు సైతం ఆమెకు మద్దతు ఇస్తున్నారు.ఇలాంటి పరిస్దితుల్లో ఎవ్వరు ఎంపిడిఓ కొనసాగుతారనే ఉత్కంట నెలకొంది.

## దుల్హన్ పథకాన్ని రద్దుచేసిన ఘనుడు జగన్



**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం :** తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లిం మైనార్టీ ఆడబిడ్డల పెళ్ళిళ్ళ కోసం ప్రవేశపెట్టిన దుల్హన్ పథకాన్ని రద్దు చేసిన ఘనుడు జగన్‌మోహన్‌రెడ్డని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు. శుక్రవారం నగరంలోని 39వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని, ఇంటింటిలోని వారికి టీడీపీ ప్రవేశపెట్టిన మినిమేనిఫెస్టో కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనార్టీలకు అండగా నిలిచింది టీడీపీయేనన్నారు. ముస్లింల కోసం రంజాన్‌తోఫా, విదేశీ విద్య లాంటి పథకాలను ప్రవేశపెట్టి వారి అభ్యున్నతికి చంద్రబాబు తోడ్పాటునందించాడన్నారు. రానున్న ఎన్నికల్లో 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, మరలా ముస్లింలకు అందుతున్న అన్నిపథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గునుకుల విజయలక్ష్మి, అన్నంగి ప్రసాద్, గోపిక, పిట్ల సాయి, పావనిరెడ్డి కళ్యాణి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగూరు గ్రామంలో అభివృద్ధి అంతా తన తండ్రి హయాంలోనే



**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలో గతంలో ఎమ్మెల్యేగా ఉన్న తన తండ్రి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఈ నాలుగున్నర ఏళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో శుక్రవారం ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో భాగంగా చంద్ర బాబు నాయుడు ప్రవేశపెట్టిన బాబు ష్యూరిటీ ఆరు పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కోవూరుకు రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పోలంరెడ్డి శ్రీనివాసులు ఈ గ్రామంలో వందల సంఖ్యలో ఇళ్ల పట్టాలు, సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. కేవలం ఈ వైసీపీ నాలుగున్నర ఏళ్ల కాలంలో పాఠశాలలో కట్టిన రైతు భరోసా కేంద్రం, గ్రామ సచివాలయం, కోర్టు ఆదేశాలతో ఆగిపోయిందే తప్ప ఈ గ్రామానికి వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి లేదన్నారు. రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని, ఇప్పటికే ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గ్రామంలో ఎక్కడికి పోయినా ప్రజలు తమ సమస్యలను చెబుతూన్నరన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వేగూరు గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించిన దినేష్‌రెడ్డికి పూలజల్లులు, హారతులు ఇచ్చి ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీహెచ్ కృష్ణచైతన్య, గ్రామ సర్పంచ్ అమరావతి, పార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, చెంబేటి పెంచలయ్య, చిన్నయ్య, బాల రవి, దాసరి మురళి, రవి నాయుడు, సుధాకర్, జీవా, రామిశెట్టి సుధాకర్, పెద్ద సంఖ్యలో నేతలు , కార్యకర్తలు ఉన్నారు.

## విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదు



వింజమూరు ,ఫిబ్రవరి23,ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా బాధ్యతాయు తంగా ఉండాలని తహసిల్దార్ ఎం.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్ర వారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బిఎల్‌ఒలతో సమావేశం నిర్వ హించారు. ఓటర్ల లిస్టులో మార్పులు, చేర్పులు త్వరితగతిన చేపట్టాలన్నారు. ఎన్నికలకు ఎక్కువ సమయం లేనందున త్వరితగతిన ఎన్నికల లిస్టును తయారు చేయాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు, బిఎల్‌ఒలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, ఆర్ఐ శిరాజ్, రెవెన్యూ సిబ్బంది, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

CHANGE OF NAME

★ I hither to known as RAJAVARAPU RAMESH c/o Rajavarapu Raghavaiah residing at D no 25-12-491, NEAR A.C. STADIUM NEAR A.P TOURISM HOTEL, GRAND TRUNK ROAD NELLORE DT. 524004. Have changed my name and hereafter shall be known as RAJAVARAPU SHEMAIAH. Do hereby solemnly declare that I have embraced Christianity and Renounced Hinduism with effect from 20-09-2020.
(Ro.No.50682)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## సాగునీటి విడుదలలో అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం



**బిట్రగుంట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** కావలి కాలువ ద్వారా ఎస్వీపియం ఛానల్‌కు గతంలో ఒప్పందం ప్రకారం 160 క్యూసెక్కులు విడుదల చేయాల్సి వుండగా 130 క్యూసెక్కులు విడుదల చేయడంపై కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సోమశిల ఇఇపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బోగోలు మండలంలోని పలు ప్రాంతాల రైతులతో కలిసి శుక్రవారం కావలి కాలువ సాగునీటిని పరిశీలించారు. ఎస్వీపియం ఛానల్ వద్ద 130 క్యూసెక్కులే రావడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఒప్పందం ప్రకారం 160 క్యూసెక్కులు వచ్చే విధంగా చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. రైతులకు ఎక్కడ ఇబ్బంది వున్న తాను అక్కడ వుంటానని నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు నిద్రపోనని ఆయన స్పష్టం చేశారు. అనంతరం రైతులతో సాగునీరు, పంటల బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మండల వైసిపి అధ్యక్షులు మద్దిబోయిన వీరరఘు యాదవ్, కావలి నియోజకవర్గ సాగునీటి సలహా మండలి చైర్మన్ ఉప్పాల మాచర్ల, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయులు, పార్టీ నేతలు కర్తం సురేంద్రరెడ్డి, మేకల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన విఎస్‌యు కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

**కావలి రూరల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** కావలి విక్రమ సింహపురి యూనివర్శిటీ కళాశాలలోని ఎన్ఎ స్ఎస్ వాలంటీర్లు డాక్టర్ యం. సుశీల, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్-1 ఆధ్వర్యంలో దత్తత గ్రామ మైన కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలో ఈ నెల 16వ తేది నుండి 22వ తేది వరకు ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ స్పెషల్ క్యాంప్‌లో భాగంగా గ్రామంలోని సచివాలయ సిబ్బందితో మొదటి రోజు కార్యక్రమం ప్రారంభించి గ్రామంలో అంటువ్యాధుల నివా



రణ,పరిశుభ్రత ప్రాముఖ్యత, ఓటు హక్కు విలువ, ఓటు వినియోగం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామం లోని వీధులలో, బహిరంగ ప్రదేశాలలో ప్లాస్టిక్ వ్యర్థాలను, ముళ్ళ కంపలను తొలగించి శుభ్రపరిచారు. గ్రా మంలోని ఎంపియుపి పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. విద్యార్థులకు విద్య యొక్క ప్రాముఖ్యత, ఆహారం విలువలు, పరిశుభ్రత పట్ల నాటికల రూపంలో అవగా హన కల్పించారు. గౌడ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, కె.దయాకర్ నాయు డుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. వాలంటీర్లకు నాయుడు రాంప్రసాద్ ఆధ్వర్యంలో సర్టిఫికేట్లు అందజేశారు.

## సంక్షేమాభివృద్ధిని చూసి పార్టీలో చేరికలు



**ఆత్మకూరు,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** ఆత్మకూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగం మండలం వెంగారెడ్డిపాళెంకు చెందిన పలువురు నాయకులు వైసిపి నాయకులు గుండాల బాలచంద్రారెడ్డి, సిద్ధం నారయ్యల ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గెలుపుకోసం అందరూ కలసికట్టుగా కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలన మళ్ళీ కొనసాగేలా శ్రమించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆదాల ఒక్క మాటతో సమస్య పరిష్కారం



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ స్నేహ నగర్లో రోడ్ లేక అంతా పూర్తిగా గుంతలుమయమై చాలా ఇబ్బందులు పడుతున్న స్థానికులు ఈ రోడ్డు సమస్య గురించి స్థానికులంతా నెల్లూరు పార్లమెంటన సభ్యులు, నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి ఒక అర్జీ ఇచ్చి విన్నవించుకోగా, వెంటనే నిధులు ఏర్పాటు చేయడం, అధికారులు త్వరితగతిన ఎస్టీమేషన్స్ వేయడం రోడ్డు శాంక్షన్ చేసి టెండర్ పిలవడంతో రాష్ట్ర వైఎస్సా ర్‌సీపీ సేవాదల్ కార్యదర్శి ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్, 20వ డివిజన్ ఇన్‌ఛార్జీ రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్) ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి రోడ్డు శంకుస్థాపన చేయడం జరిగింది. హనుమాన్ జంక్షన్ స్నేహనగర్ స్థానికులు మేము రోడ్డు లేక ఎంతో కాలంగా ఇబ్బందులు పడుతున్న మాకు ఈ సమస్య గురించి విన్నవించుకున్న కొద్ది రోజులకే రోడ్డు వేస్తున్నారు. ఎంతో సంతోషంగా ఉందని స్థానికులు అన్నారు. ఇది వరకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న నాయకులు మమ్మల్ని పట్టించుకోలేదన్నారు. అటువంటి సమస్యను ప్రభాకర్‌రెడ్డి సమస్య చెప్పిందే తడవుగా పరిష్కరించిన ఆదాల మేలు ఎప్పటికి మరువమని స్థానికులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రాష్ట్ర మహిళా సక్రటరీ పెరుమాల్ల పద్మజా యాదవ్, జిల్లా మహిళా సెక్రటరీ పోతురాజు రమాదేవి, గొడుసు సరళమ్మ, దువ్వూరు భాస్కర్‌రెడ్డి, చెవిరెడ్డి గోపాల్‌రెడ్డి, సురేష్ రెడ్డి, పోలంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, షేక్ రసూల్, భాయ్, అబ్రహం, ప్రకాష్, రూపేష్, శేషారెడ్డి, దిలీప్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

## కావలి షాదీమంజిల్ మరమ్మతులకు 5 లక్షలు అందజేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



**కావలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని షాదీమంజిల్ మరమ్మతులకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి 5 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో ముస్లిం మతపెద్దలు, ముస్లిం నాయకుల సమక్షంలో 5 లక్షల రూపాయలు అందజేశారు. షాదీమంజిల్ నూతన భవనం రానున్న మన ప్రభుత్వంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ముసునూరు ఆటోనగర్ మసీదు నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై మాట్లాడారు. రానున్న ఎన్నికలలో మూడోసారి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం ఇస్తాం



**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాన్ని గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం దానిని కొనసాగిస్తామని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామంలో శుక్రవారం వేగూరు గ్రామానికి చెందిన కుస్తీ వీరుడు మోచర్ల నరేంద్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఈ పోటీలను ఆడుతూ నియోజకవర్గానికి దేశానికి మంచి పేరు తెస్తున్నారన్నారు. ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన 54 కేజీల విభాగంలో రజత పతకం సాధించారని, మార్చి నెలలో జపాన్‌లో జరిగే వరల్డ్ యూనివర్శిటీ పోటీలకు నరేంద్ర ఎంపికయ్యారన్నారు. ఇటువంటి క్రీడాకారులను ప్రోత్సహించడం తన బాధ్యతగా ఉందని, క్రీడలు, క్రీడాకారుల అభివృద్ధి కోసం తనవంతుగా సాయం ఎప్పుడూ చేయడంలో ముందుంటానన్నారు. అదేవిధంగా విడవలూరు మండలం దంపూరు గ్రామానికి చెందిన ఎం. ప్రణయ్ జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. వీరిద్దరికి తనవంతుగా చెరో 25 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురిని శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, సీహెచ్ కృష్ణచైతన్య, గ్రామ సర్పంచ్ అమరావతి, పార్టీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, శ్రీనివాసులు, నాటకరాణి వెంకట్, చెంబేటి పెంచలయ్య, చిన్నయ్య, బాల రవి, దాసరి మురళి, రవి నాయుడు, సుధాకర్, జీవా, రామిశెట్టి సుధాకర్, పెద్ద సంఖ్యలో నేతలు , కార్యకర్తలు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలపై పాడి రైతుల్లో మరింత అవగాహన పెంచాలి



**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్థక శాఖ ద్వారా పాడి రైతులకు అందజేస్తున్న వివిధ పథకాలపై వారిలో అవగాహన కల్పించేలా పశు వైద్యులు, పశు సహాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాల సమావేశ మందిరంలో శుక్రవారం కోవూరు పశు సంవర్థక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని రెండు మండలాలలకు సంబంధించిన పశు వైద్యులు, పశు సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా అమలు చేస్తున్న పెయ్య దూడల ఉత్పత్తి పథకాన్ని రైతులకు అవగాహన కల్పించి దానిని ఉపయోగించుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎదకు రాని పశువులను గుర్తించి పోషణలో ఏయే లోపాలు ఉన్నాయనే విషయాన్ని సమీపంలో ఉన్న పశు వైద్యునితో సంప్రదించేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా పశు ఆరోగ్య సురక్ష కార్డులను పాడి రైతులకు పంపిణీ చేసేలా దృష్టి పెట్టాలన్నారు. పశు గ్రాస విత్తనాలను 70 శాతం సబ్సిడీతో అందజేయడం జరుగుతుందని, అర్హత గల రైతులు వీటిని ఉపయోగించుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా సీజన్‌లో వచ్చే వ్యాధులపై పాడి రైతుల్లో మరింత అవగాహన పెంచేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమీక్షలో పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య, వైద్యులు డాక్టర్ ప్రీతి, పశు సహాయకులు ఉన్నారు.


## వలంటీర్ల సేవలు అమోఘం



**జలదంకి, ఫిబ్రవరి23, ప్రభాతవార్తః** సంక్షేమ పదకాలు ప్రజల ముంగిటకు చేర్చి పక్కాగ అందిస్తు వ్యవస్థకే వన్నె తెస్తున్న వలంటీర్ల సేవలు అమోఘమని ఉదయగిరి నియోజకవర్గ వైకాప సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి శ్లాఘించారు.స్థానిక పద్మావతి కళ్యాణ మండపంలో శుక్రవారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు అనునిత్యం ప్రజలతో మమేకమై వారి భాగోగులు తెలుసుకుంటు వారికి ప్రభుత్వ పరంగ రావాల్సిన సంక్షేమాన్ని ఎలాంటి లాభాపేక్ష లేకుండ చేరవేస్తున్న వలంటీర్ల వ్యవస్థపై అంచెలంచెల గౌరవంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారిలో సంతృప్తి నింపేందుకు ఈనిర్ణయం తీసుకున్నారని తెలిపాడు. సత్కారం అనేది చిన్న విషయంగానే కనపడవచ్చు కాని వారి సేవలను గుర్తించి పదుగురిలో కీర్తించిన సందర్భంలో కలిగే తృప్తి అంతాఇంతా కాదనిఅనుభవం వర్ణించలేనిదని అన్నారు.అయితే ఈచిరు సత్కారంతోనే వాలంటీర్లు మిన్నకుండ కూడదని మరింత ఉత్సాహంతో ప్రజల ముంగిటకువెళ్ళి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచిపనులను వివరిస్తు లబ్దిపొందిన ప్రతి వక్కరు ఆయనకు మద్దతుగ నిలిచేందుకుకంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు.అపుడే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఈవ్యవస్థపై పెట్టుకున్న నమ్మకం, వైనాట్ 175 అన్న దృఢ విశ్వాసంవెరవే రుతుందని అన్నారు.ప్రజలను ప్రభావితం చేయగల శక్తి ఒక్క వాలంటీర్లకే వుందని నొక్కి వక్కాణించారు.కావున రాబోయే ఎన్నికల్లోకీలకభూమిక మీదే కమాన్ వలంటీర్ మిత్రులారా జగనన్నను తిరిగి రెండవసారి ముఖ్యమంత్రిగ చేసే భాధ్యత మీభుజస్కందాలపై వుందని హర్షద్వానాలమద్య పిలుపునిచ్చారు.నేను సీనియర్‌ని,నలబైఏళ్ళ ఇండస్ట్రీ అని పదేపదే చెప్పుకొనే చంద్రబాబునాయుడికి ఏనాడైనా మంచిచేయాలన్న అలోచన వచ్చిందా,కేవలం ప్రకటనలతో ఊదరగొట్టుకోవడమే అయన నైజమని దెప్పిపొడిచాడు.మన జగనన్న చెప్పిందే చేస్తాడు రాష్ట్రబాగోగులే ఆయనకు ముఖ్యం మేలు జరిగితేనే మద్దతివ్వండని ధైర్యంగ పిలుపునిస్తున్నాడంటే ఎంత ఆత్మవిశ్వాం కావాలి, అది అందరికి వస్తుందా, చంద్రబాబునాయుడు వెయ్యేళ్ళు తలక్రిందులుగ తపస్సు చేసిన జగనన్నతో సాటిరాగలడ అని ప్రశ్నించాడు.అనంతరం వలంటీర్లను సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశాడు.ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి,జలదంకి సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డిజిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, జిల్లా పబ్లిసిటీ వింగ్ సెక్రటరి అంకినపల్లి నరశింహారెడ్డి,ఎంపిడిఒ రాజశేఖర్,అన్నిపంచాయతీల నాయకులు, ఎంపిటిసిలు,సర్పంచ్‌లు,పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం సామాజిక బాధ్యత

**కావలి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** రక్తదానం సహాయం మాత్రమే కాదని సామాజిక బాధ్యత అని కావలి రెడ్‌క్రాస్ రక్త కేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు. రోటరీ క్లబ్ 119వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కావలి ఉత్తర శివార్లలోని నయరా పెట్రోల్ బంకు ప్రాంగణంలో కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర




మంలో డాక్టర్ బెజవాడ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్‌లు ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నాయన్నారు. పోలి యో నివారణకు,అక్షరాస్యత పెంపుకు, వికలాంగుల సంక్షేమానికి రోటరీ చేస్తున్న సేవలు నిరుప మానమన్నారు. రోటరీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా రొటేరియన్లు రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ కావలి అధ్యక్షులు చెన్నంశెట్టి దినేష్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో రక్త నిల్వలు పుష్కలంగా అందుబాటులో వుండే విధంగా తమ క్లబ్ సహకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు డాక్టర్ కె.మాధవరెడ్డి, నల్లూరి రవికుమార్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, కె.గోపీకృష్ణ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, హరినారపరెడ్డి, నయారా ఎనర్జీ సేల్స్ ఆఫీసర్ వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. 50 మంది రక్తదానం చేశారు. వారందరిని అభినందించారు.

## విధి నిర్వహణలో అంకితభావమే పదోన్నతికి మూలం



**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** కోవూరు పశు సంవర్థక శాఖ డివిజన్ పరిధిలోని దండిగుంట గ్రామంలో పశు వైద్యులుగా పనిచేస్తున్న చంద్రమోహన్ పదోన్నతిపై కందుకూరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్గ పదోన్నతి పొందారు. ఈ మేరకు కోవూరు శ్శాంతినగర్‌లోని పశు సంవర్థక శాఖ సమావేశ మందిరంలో డాక్టర్ చంద్రమోహన్‌కు శాలువా, పూలమాలతో ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పశు సంవర్థక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడు మాట్లాడుతూ చంద్రమోహన్ విధి నిర్వహణలో అధికారుల పట్ల చూపిన వినయ విధేయత , విధుల పట్ల అంకితభావం పదోన్నతికి మార్గం సుగగమైందన్నారు. చంద్రమోహన్ పై అధికారులు చెప్పిన సలహాలు, సూచనలు పాటించడమే కాకుండా ప్రజల్లో కేడా రైతులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు కూడా పొందారన్నారు. ప్రతి ఉద్యోగికి ఇదే కావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య మాట్లాడుతూ చంద్రమోహన్ ఎప్పుడూ తనకిచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించే సౌమ్యుడని, అటువంటి వ్యక్తికి పదోన్నతి రావడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ అధికారి డాక్టర్ సోమయ్య, డాక్టర్ ప్రీతి, డాక్టర్ షబానా, వీఏఎస్ సజ్జాద్‌లు ప్రసంగించారు. ఈ సందర్భంగా కందుకూరు పశు సంవర్థక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయిన చంద్రమోహన్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు సంబంధించిన పశు సహాయకులు, రైతులు ఉన్నారు.

## బీఎల్‌వోలు బాధ్యతగా విధులు నిర్వహించాలి




**కోవూరు,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ప్రతి బీఎల్‌వో వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని కోవూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు అన్నారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి బీఎల్‌వోలు, సెక్టోరియల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సెక్టోరియల్ అధికారి వారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఇంకా ఏమైనా మౌలిక వసతులు చేపట్టాల్సి ఉంటే అటువంటి వాటిని వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి బీఎల్‌వో ప్రస్తుతం ఫారం-6లో వచ్చిన క్లైమ్‌ల పరిష్కారంపై ప్రత్యేక చొరవ తీసుకుని యుద్ధప్రాతిపదికన వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. క్లైమ్‌ల పరిష్కారం విషయంలో నిర్లక్ష్యం చూపరాదన్నారు. ఈ విషయంలో ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఆదేశాలను తప్పక పాటించాలన్నారు.సాధారణ ఎన్నికలకు సంబంధించి సెక్టోరియల్ అధికారుల నియమించిన వారు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సిన ఉందని తెలిపారు. సెక్టోరియల్ అధికారులుగా నియమించిన వారందరికీ ఈవీఎంలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ప్రతి సెక్టోరియల్ అధికారి వారివారి పరిధిలో ఈవీఎంలకు సంబందించి పూర్తిగా అవగాహన చేసుకోవడమే కాకుండా ఎన్నికల నియమావళిని పూర్తిస్థాయిలో సమగ్రంగా అవగాహన చేసుకోవాలన్నారు. ఎంరికి కేటాయించిన విధులు, బాధ్యతలను పూర్తిస్థాయిలో అమలు పరిచేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఈవీఎంలలో ఏ విధంగా లాక్ చేయాలి.. వాటిని ఏ విధంగా సీల్ వేయాలి అనే విషయాలతో నిర్వహించారు. ఈ సమీక్షలోతహసీల్దార్ విజయశ్రీ, డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు జమీర్, మధుసూదన్‌రావు, ఆర్ఐ రమణయ్య, సెక్టోరియల్ అధికారులు, బీఎల్‌వోలు ఉన్నారు.

## జగన్ ఇసుకదందాలు కలెక్టర్లకు కనిపించడంలేదా



**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం** జగన్‌రెడ్డి కనుసన్నల్లో భారీగా జరుగుతున్న ఇసుకదందా కలెక్టర్లుకు కనిపించడంలేదాని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ విమర్శించాడు. శుక్రవారం నగరంలోని 52వ డివిజనులో గురుతోటలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో అబ్దుల్‌అజీజ్ పాల్గొని, టీడీపీని గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలను అందిస్తూ ప్రచారం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు నిజమేనని, కేంద్ర ప్రభుత్వం పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ హైకోర్టుకు నివేదిక ఇచ్చిందని, అక్రమ తవ్వకాల ఫోటోలు, నకిలీ బిల్లుల పుస్తకాలు తదితర ఆధారాలను కమిటీ సేకరించిందని తెలిపాడు. రాష్ట్రవ్యాప్తంగా 500వందల ఇసుకరీచ్‌ల్లో అక్రమంగా ఈసీలు లేకుండా ఇసుక తవ్వకాలీఉ జరుపుతున్నారని ఆయన ఆరోపించాడు. ఒక్కోరీచ్‌లో వెయ్యి నుంచి 2వేలటన్నుల ఇసుకను తరలిస్తున్నారని కంప్యూటరైజ్డ్ బిల్లులు లేకుండా చేతిరాతతో వే బిల్లులు ఇస్తున్నారని, సీసీ కెమెరాలు లేవని ఇసుకరీచ్‌ల వివరాలు అడిగితే రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వటంలేదని నివేదికలో పేర్కొందన్నాడు. కేంద్ర ప్రభుత్వశాఖలు అక్రమాలు జరుగుతున్నాయని నివేదికలు ఇస్తుంటే జిల్లా కలెక్టర్లు మాత్రం రాష్ట్రంలో అక్రమమైనింగ్ జరగటంలేదని నివేదిక ఇవ్వడం సిగ్గుచేటన్నాడు. జగన్ ఇప్పటివరకు దోచుకున్న ఇసుక ధనంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని కాని ప్రజలకు అన్నీ తెలుసుననీ, చైతన్యవంతులుగా మారారని ఆయన అన్నాడు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నాడు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్, యస్రబ్, రియాజ్, పాషామొహిద్దీన్, అఫ్జల్, సుధీర్, రియాఖత్, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలను వేధిస్తే కఠిన చర్యలు



**నెల్లూరు ఫిబ్రవరి 23, ప్రభాతవార్త-వైద్యం** బాలల హక్కులను కాలరాసినా, వారిని వేధించినా కఠిన చర్యలు తప్పవని ఏపీఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు బత్తుల పద్మావతి హెచ్చరించారు. శుక్రవారం నగరంలోని సంతపేటలో ఉన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలోని సమావేశమందిరంలో పద్మావతి అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణపై సంబంధిత శాఖలవారితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలబాలికల లైంగిన వేధింపులు ఎక్కువైయ్యా యన్నారు. చదువుకోవాల్సిన వయస్సులోనే వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్నారన్నారు. వారి హక్కులకు భంగం వాటిల్లితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అన్నిశాఖలు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేసి బాలహక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఎంహెచ్ఓ షేక్ ఖాదర్‌వలి, పిడి, డబ్ల్యూడి, సిడబ్ల్యూ, ఈసీ హేనసుజన్, పివిజె రామారావు, డాక్టర్ రాణిమంద, సిహెచ్ ఉషారాణి, ఏ శ్రీనివాసులు, టి మాధవి, వెంకటయ్య, దిశ సీఐ షేక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.